మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

ఫిబ్రవరి, 2024 సంపుటి 13 , సంచిక 9

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc



ASBL LOFT
TS RERA: P02400006761




నమస్తే NRI.నెట్
The Global Digital Telugu News Paper for NRI's

ASBL LOFT

# YOUR WORLD WITHIN REACH

THE PERFECT DESTINATION FOR YOUR IDEAL LIFESTYLE

20+ IT Parks

6+ Hospitals

8+ International Schools




STARTING AT
₹1.76 Cr

5 mins from ORR, ISB Road & Wipro Circle

10 mins from Hitec City

15 mins from Raidurg Metro Station

30 mins from Airport



080 471 09111

https://asbl.in/loft TS RERA: P02400006761

ASBL LOFT
TS RERA: P02400006761

మహా సిటీ
నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's
ఫిబ్రవరి, 2024 సంపుటి 13 , సంచిక 9
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

Happy Valentine's Day




మన "భారతరత్న"లు... 4వ పేజీలో...



తెలుగు ప్రముఖులకు పద్మ అవార్డులు... 7వ పేజీలో...



షార్లెట్‌లో టిటిఎ బోర్డ్ మీటింగ్ విజయవంతం..... 9వ పేజీలో...




ఆర్థిక ప్రణాళిక, పన్నులపై నాట్స్ సెమినార్ తెలుగువారికి అవగాహన కల్పించిన నాట్స్.....9 పేజీలో...



రాజాసాబ్ మరో హిట్ అవుతుందా? 13 వ పేజీలో...



రేవంత్ ప్రతిభను చాటిన దావోస్ టూర్ ... 6వ పేజీలో...

www.namastenri.net https://www.facebook.com/namastenri.net https://instagram.com/nrinamaste

నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's

# మన "భారతరత్న"లు...



దివంగత ప్రధాన మంత్రి, కాంగ్రెస్ నాయకుడు పీవీ నరసింహారావు, చౌదరి చరణ్ సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డును ప్రకటించింది. ఈ ముగ్గురు ప్రముఖులకు భారత రత్న ప్రకటించడంపై యావత్ భారతదేశం హర్షం వ్యక్తం చేసింది. ఈ ముగ్గురు భారతదేశాభివృద్ధికి కోసం విశేష కృషి చేశారు. అందుకే.. కేంద్ర ప్రభుత్వం వీరికి భారత రత్న అవార్డు ప్రకటించి సత్కరించింది.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా, భారత హోం మంత్రిగా పని చేసిన చరణ్ సింగ్ రైతుల కోసం ఎన్నో పోరాటాలు చేశారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా చేసిన ప్రతిఘటన, ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత దేశానికి స్ఫూర్తినిచ్చేవిగా నిలిచాయి. దేశానికి ఆయన చేసిన సాటిలేని సేవలను గౌరవించడం ప్రభుత్వానికి దక్కిన అదృష్టం అని ప్రధాని మోదీ కొనియాడారు.

మాజీ ప్రధాని పీవీ నరసింహారావును భారతరత్నతో సత్కరించడం ఆనందంగా ఉంది. ప్రముఖ పండితుడు, రాజకీయవేత్త అయిన నరసింహారావు వివిధ హోదాలలో విస్తృత సేవలు అందించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, పార్లమెంటు, అసెంబ్లీ సభ్యునిగా ఎన్నో ఏళ్ళుగా ఆయన విశేష కృషి చేశారు. భారతదేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో, దేశ శ్రేయస్సు, అభివృద్ధికి బలమైన పునాది వేయడంలో దూరదృష్టి గల నాయకత్వం కీలక పాత్ర పోషించింది.

హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ దేశానికి చేసిన విశేష కృషికి గానూ భారతరత్న ఇవ్వడం సంతోషకరమైన విషయమని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సంక్షేమానికి వ్యవసాయం, రైతులు మూలస్తంభాలు. దేశం క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు వ్యవసాయంలో తీసుకువచ్చిన మార్పులు పెనుమార్పులు తీసుకువచ్చాయి. భారతీయ వ్యవసాయాన్ని ఆధునీకరించే దిశగా చాలా ప్రయత్నాలు చేశారు. ఒక ఆవిష్కర్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించారు. ఆయన ముందుచూపు వ్యవసాయ రూపరేఖలు మార్చడమే కాకుండా ఆహార భద్రతకు హామీ ఇచ్చిందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.



రాజకీయ కురు వృద్ధుడు, బీజేపీ అగ్రనేత లాల్‌కృష్ణ అద్వానీ (96)కి కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్‌లో ఈ మేరకు తెలియజేసిన వెంటనే రాష్ట్రపతి భవన్ నుంచి ఈ మేరకు ప్రకటన వెలువడింది. అయోధ్యలో రామాలయం నిర్మాణం కోసం 1990లో దేశవ్యాప్త రథయాత్రతో బీజేపీకి ఊపు తెచ్చి అధికార సాధనకు బాటలు పరిచిన అద్వానీని, రామాలయ ప్రారంభోత్సవం జరిగిన కొద్ది రోజులకే భారతరత్న వరించడం విశేషం. ఈ సందర్భంగా అద్వానీకి మోదీ అభినందనలు తెలిపారు. "సమకాలీన రాజకీయవేత్తల్లో అత్యంత గౌరవనీయుడు, దేశాభివృద్ధిలో ఆయనది అత్యంత కీలక పాత్ర. అచంచలమైన చిత్తశుద్ధి, అంకితభావంతో దేశానికి దశాబ్దాల పాటు సేవ చేశారు. ప్రజాస్వామ్యానికి జాతీయవాద విలువలను కూర్చిన గొప్ప నాయకుడు. అత్యంత కింది స్థాయి నుంచి మొదలై ఉప ప్రధానిగా ఎదిగారు. రాజకీయాల్లో నైతిక విలువలకు నూతన ప్రమాణాలు నెలకొల్పారు" అంటూ మోదీ అద్వానీని ప్రశంసించారు. "ఇది నాకెంతో భావోద్వేగపూరిత క్షణం. అద్వానీతో అత్యంత సన్నిహితంగా మెలిగి ఎంతగానో నేర్చుకునే అవకాశం నాకు దక్కింది" అని ఈ సందర్భంగా మోదీ అన్నారు.

తనకు అత్యున్నత పౌర పురస్కారం లభించడం పట్ల అద్వానీ హర్షం వెలిబుచ్చారు. "దేశం కోసమే నా జీవితమంతా ధారపోశా. నా ఆశయాలకు సిద్ధాంతాలకు దక్కిన గౌరవమిది. నాకెంతో ఆనందంగా ఉంది" అన్నారు. ప్రధాని మోదీకి, దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తాయి. అద్వానీతో కలిపి ఇప్పటిదాకా 50 మందికి ఈ పురస్కారం దక్కింది. పది రోజుల క్రితమే బిహార్ దివంగత ముఖ్యమంత్రి, ప్రఖ్యాత సామాజికవేత్త కర్పూరి ఠాకూర్‌కు కూడా కేంద్రం భారతరత్న ప్రకటించడం తెలిసిందే. ఒక ఏడాదిలో గరిష్టంగా ముగ్గురికి ఈ పురస్కారం ఇవ్వవచ్చు. కానీ 1999లో మాత్రం నలుగురికి భారతరత్న ప్రకటించారు.

# ఎపిలో షర్మిల దూకుడు... టార్గెట్ జగన్



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తరువాత షర్మిల ఎపిలో తన దూకుడును పెంచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను టార్గెట్ చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీకి వైసీపీ ప్రభుత్వం తొత్తుగా మారిందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు ప్రత్యేక హోదా కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన జగన్ అధికారంలో రాగానే ఆ విషయమే మరిచిపోయారని విమర్శించారు. ఏలూరులోని దెందులూరులో జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా కోసం మూకుమ్మడి రాజీనామా చేస్తానన్న జగన్ ఏమైందంటూ ప్రశ్నించారు. వైసీపీ, టీడీపీ పార్టీలు ఏనాడు రాష్ట్ర విభజన హామీలపై కొట్లాడలేదని ఆరోపించారు.రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని అధికార పక్షం, ప్రతిపక్షం బీజేపీతో పొత్తు కోసం పాకులాడుతోందంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి పోలవరం ప్రాజెక్ట్ పనులు ఎక్కడ వేసి గొంగడి అక్కడే అన్న చందంగా మారాయని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రభుత్వం మెగా డీఎస్సీని తెరపైకి తీసుకొచ్చిందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలంతా నిజాలను గ్రహించి సరైన పార్టీకి ఆలోచించి ఓటు వేయాలని వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు.


From the House of RADHEY Group
HYDERABAD'S FIRST
KID-VENTURE HOMES
RADHEY
skye
2, 3 & 3.5 BHKs
With 1,50,000 Sft Stilt - Amenities
10 Acres
7 Towers
1419 Units
1325 to 2610 Sft
9513 08 08 08
WHERE THE
LUXURIOUS MELODY OF
LIFE BEGINS
RAAGA
4 & 5 BHK Signature Villas
With 50,000 Sft Luxurious Clubhouse
100
28 Acres
292 Villas
220-800 Sqyds
3756 to 6500 Sft
9100 76 76 76
RADHEY
GROUP
BUILT ON TRUST
Email: info@radheyconstructions.com
Office Address: Radhey Constructions India Pvt Ltd
Building No. 29, Jayabheri Pine Valley, Near Care Hospital,
Gachibowli, Hyderabad, Telangana 500032.
VELIMELA, KOLLUR

**మహా సిటీ**

**RNI APTEL/2010/34498**

Voume:13 February: 2024 Issue: 9

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# రేవంత్ ప్రతిభను చాటిన దావోస్ టూర్

## తెలంగాణకు రూ.40,232 కోట్ల పెట్టుబడుల రాక

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రతిభను చాటుకునేలా దావోస్ పర్యటన సాగింది. పలువురు పారిశ్రామిక వేత్తలతో ఆయన జరిపిన సమావేశాలు విజయవంతమై తెలంగాణకు పెట్టుబడులను తెచ్చి పెట్టింది. తన విజనరీతో ఆయన పారిశ్రామికవేత్తలను ఆకట్టుకున్నారు. ఈ పర్యటనలో రూ.40,232 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలతో తెలంగాణ కొత్త రికార్డు నెలకొల్పింది. గత ఏడాది దావోస్‌లో తెలంగాణ రాష్ట్రం సాధించిన పెట్టుబడుల మొత్తం కంటే ఇది రెండింతలు. అదానీ గ్రూప్, జెఎస్‌డబ్ల్యు, వెబ్ వర్క్స్, టాటా టెక్నాలజీస్, బిఎల్ ఆగ్రో, సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్రూప్ హోల్డింగ్స్, గోడి ఎనర్జీ, అరజెన్ లైఫ్ సైన్సెస్, ఇన్నోవెరా ఫార్మాస్యూటికల్స్, క్యూ సెంట్రియో, సిస్ట్రా, ఉబర్, ఓ9 సొల్యూషన్స్ తదితర కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి సంసిద్ధతను వ్యక్తం చేశాయి. తన పర్యటనల్లో



భాగంగా దావోస్‌లో ఏర్పాటు చేసిన వివిధ ఫోరమ్ లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. చిన్న మరియు సన్నకారు రైతుల పక్షాన నిలబడాలని ప్రపంచ దిగ్గజ కంపెనీలకు పిలుపునిచ్చారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే ప్రక్రియకు సహకరించాలని కోరారు. మరో సదస్సులో మాట్లాడుతూ హైదరాబాద్‌ను ఆసియా మెడికల్ టూరిజం రాజధానిగా మార్చడానికి హెల్త్ కేర్ ను సాఫ్ట్ వేర్ తో సమ్మిళితం చేయాలన్నారు. ఖరీదైన హెల్త్ కేర్ సేవల ఖర్చులను తగ్గించేందుకు అమెరికా, యూరప్ దేశాలు పని




చేస్తున్నాయని అన్నారు. హెల్త్ కేర్ సేవలను అందరికీ అందుబాటులో ఉంచేందుకు, అధునాతన వైద్య సేవలను ప్రతి మారుమూల ప్రాంతాల ప్రజలకు చేరుకోడానికి డిజిటల్, సాంకేతికను ఉపయోగించాలని కోరారు. ముఖ్యమంత్రితో సమావేశమైన భారతీయ పారిశ్రామికవేత్తలు, గ్లోబల్ బిజినెస్ లీడర్లందరూ తెలంగాణలో కొత్త ప్రభుత్వం అనుసరించిన వ్యాపార, స్నేహ దృక్పథానికి సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు. దావోస్‌కు రావడం.. ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన వ్యాపారవేత్తలను కలుసుకోవటం సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'అభివృద్ధితో పాటు సంక్షేమం అందించాలంటే పెట్టుబడులు, వృద్ధి కలిసి రావాలి.



తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించేందుకు నిరంతరం మా ప్రయత్నం కొనసాగుతుంది. పారిశ్రామికవేత్తలందరూ హైదరాబాద్ కు రావాలి అని స్వాగతం పలికారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి విదేశీ పర్యటనలోనే భారీ స్థాయిలో పెట్టుబడులు రావడం పట్ల పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు.

దావోస్ టూర్ తర్వాత లండన్ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి భారతీయ మూలాలున్న బ్రిటిష్ పార్లమెంట్ మెంబర్లతో సమావేశమయ్యారు. చారిత్రాత్మకమైన వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్‌లో ఈ భేటీ జరిగింది. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'భారత్, బ్రిటన్ మధ్య బలమైన బంధం ప్రజాస్వామ్యమే. ఇప్పుడు ప్రపంచం ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరచడమే అత్యవసరం...'అన్నారు. యునెస్కో 1016 సంవత్సరంలోనే లండన్ లోని వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్ ను ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించింది. ఈ చారిత్రక భవనంలోనే ఈ సమావేశం జరిగింది. లేబర్ పార్టీ ఎంపీ వీరేంద్ర శర్మతో పాటు మరో ఏడుగురు ఎంపీలు, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.






# తెలుగు ప్రముఖులకు పద్మ అవార్డులు





తెలుగు ప్రముఖులను దేశ అత్యున్నత పౌర పురస్కారాలు వరించాయి. ప్రముఖ సినీ నటుడు కొణిదెల చిరంజీవి, మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుకు దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్‌కు ఎంపిక చేసినట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 2024 సంవత్సరానికిగాను మొత్తం 132 పద్మ పురస్కారాలను ప్రకటించారు. వీటిలో ఐదు పద్మ విభూషణ్, 17 పద్మభూషణ్, మిగతా 110 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి.

ప్రఖ్యాత భరతనాట్య కళాకారిణి పద్మా సుబ్రమణ్యం, సామాజికవేత్త, సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు బిందేశ్వర్ పాఠక్, అలనాటి బాలీవుడ్ నటి వైజయంతిమాల బాలిని కూడా పద్మ విభూషణ్ వరించింది. పద్మభూషణ్ ప్రకటించిన వారిలో సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి ఫాతిమా బీవీ, సినీనటుడు విజయ్‌కాంత్, ప్రముఖ బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి, నేపథ్య గాయని ఉషా ఉతుప్, ప్రముఖ బాలీవుడ్ సంగీత దర్శకుడు ప్యారేలాల్ శర్మ తదితరులున్నారు. వీరిలో ఫాతిమా, పాఠక్, విజయ్‌కాంత్ సహా 9 మందికి మరణానంతరం పురస్కారాలు దక్కాయి.

తెలంగాణ నుంచి ఐదుగురికి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఒకరికి పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. వీరిలో తెలంగాణ నుంచి బుర్రవీణ వాయిద్యకారుడు దాసరి కొండప్ప, చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య, కూరెళ్ల విఠలాచార్య, కేతావత్ సోమ్‌లాల్, ఎ.వేలు ఆనందచారి, ఏపీ నుంచి హరికథా కళాకారిణి డి.ఉమా మహేశ్వరి ఉన్నారు. పద్మశ్రీ గ్రహీతల్లో 34 మందికి 'అన్‌సంగ్ హీరోస్' పేరిట పురస్కారం దక్కింది. క్రీడారంగం నుంచి టెన్నిస్ డబుల్స్ స్టార్ రోహన్ బోపన్న, స్క్వాష్ ప్లేయర్ జోష్నా చినప్ప, హాకీ క్రీడాకారుడు హర్బిందర్ సింగ్ సహా ఏడుగురికి పద్మశ్రీ లభించింది. పురస్కార గ్రహీతల్లో మొత్తం 30 మంది మహిళలున్నారు. దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను నాలుగేళ్ల విరామం అనంతరం బిహార్ దివంగత ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్‌కు, బిజెపిఅధినాయకుడు లాల్ కృష్ణ అద్వానీకి ప్రకటించారు.

పద్మ అవార్డుల వివరాలివీ..

**పద్మ విభూషణ్ (ఐదుగురికి):**

వైజయంతిమాల బాలి (కళారంగం-తమిళనాడు), కొణిదెల చిరంజీవి (కళారంగం-ఆంధ్రప్రదేశ్), ఎం.వెంకయ్యనాయుడు (ప్రజావ్యవహారాలు-ఆంధ్రప్రదేశ్), బిందేశ్వర్ పాఠక్ (సామాజిక సేవ-బిహార్), పద్మా సుబ్రమణ్యం (కళారంగం- తమిళనాడు).

**పద్మభూషణ్ (17 మందికి):**

ఫాతిమా బీవీ (మరణానంతరం-ప్రజా వ్యవహారాలు-కేరళ), హొర్మూస్ జీ ఎన్.కామా (సాహిత్యం, విద్య, జర్నలిజం-మహారాష్ట్ర), మిథున్ చక్రవర్తి (కళారంగం-పశ్చిమ బెంగాల్), సీతారాం జిందాల్ (వర్తకం-పరిశ్రమలు- కర్నాటక), యంగ్ లియు (వర్తకం-పరిశ్రమలు-తైవాన్), అశ్విన్ బాలచంద్ మెహతా (వైద్యం-మహారాష్ట్ర), సత్యబ్రత ముఖర్జీ (మరణానంతరం-ప్రజా వ్యవహారాలు-పశ్చిమ బెంగాల్), రాంనాయక్ (ప్రజా వ్యవహారాలు-మహారాష్ట్ర), తేజస్ మధుసూదన్ పటేల్ (వైద్యం-గుజరాత్), ఓలంచెరి రాజగోపాల్ (ప్రజా వ్యవహారాలు-కేరళ), దత్తాత్రేయ్ అంబాదాస్ మయలూ అలియాస్ రాజ్ దత్ (కళారంగం-మహారాష్ట్ర), తోగ్డన్ రింపోచే (ఆధ్యాత్మికత-లద్దాఖ్), ప్యారేలాల్ శర్మ (కళారంగం-మహారాష్ట్ర), చంద్రేశ్వర్ ప్రసాద్ ఠాకూర్ (వైద్యం-బిహార్), ఉషా ఉతుప్ (కళారంగం-మహారాష్ట్ర), విజయ్‌కాంత్ (మరణానంతరం-కళారంగం-తమిళనాడు), కుందన్ వ్యాస్ (సాహిత్యం, విద్య, జర్నలిజం-మహారాష్ట్ర)

పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైన 110 మందిని ఎంపిక చేశారు.

**రేవంత్‌రెడ్డి అభినందనలు**

తెలుగు రాష్ట్రాల నుంచి పద్మ అవార్డులకు ఎంపికైన వారికి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. వివిధ రంగాల్లో నైపుణ్యం, కృషితో వారు ఉన్నత అవార్డులకు ఎంపికయ్యారని.. సంస్కృతిని, కళలను దేశమంతటికీ చాటిచెప్పారని ప్రశంసించారు.

**తెలుగువారికి పద్మాలు గర్వకారణం: జగన్**

తెలుగు రాష్ట్రాల నుంచి పద్మ అవార్డులకు ఎంపికైనవారిని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందించారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సినీ నటుడు చిరంజీవిలకు కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారాలను ప్రకటించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే తెలుగు రాష్ట్రాల్లో 'పద్మ' అవార్డులను దక్కించుకున్న వారిని అభినందించారు, వారు మనకు గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు.

# టిడిపి, జనసేన, బిజెపి కూటమి ?



ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు వివిధ పార్టీలు ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించాయి. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే తన అభ్యర్థులను ప్రకటిస్తూ వస్తోంది. మరోవైపు ప్రతిపక్ష టిడిపి పార్టీ జనసేనతో కలిసి ముందుకెళ్ళాలని అనుకుంది. ఇప్పుడు బిజెపిని కూడా కలుపుకుని ఎన్నికల్లో పోరాడాలని నిర్ణయించినట్లు కనిపిస్తోంది. తాజాగా చంద్రబాబు హస్తిన పర్యటనతో టీడీపీ. బీజేపీ మధ్య ఒడంబడిక చర్చలు వెలుగులోకి వచ్చాయి. ఢిల్లీ కమలనాథుల నుంచి చంద్రబాబుకి ఆహ్వానం అందినట్టు సమాచారం. అయితే.. ఈ కూటమిలో చేరడానికి టీడీపీ, జెఎస్పీ అధిష్టానాలు సుముఖంగా ఉన్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. మరి సీట్ల విషయంలో బీజేపీ పెట్టే షరతులకు టీడీపీ అధినేత అంగీకరిస్తారా? టీడీపీ ప్రతిపాదించే సీట్లతో బీజేపీ సర్దుకుపోతుందా? అన్న అంశాలు ఉత్కంఠ రేపుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పొత్తుల లెక్కలు మారే పరిస్థితి కనిపిస్తోంది. నిన్న, మొన్నటి దాకా టీడీపీ, జనసేన మాత్రమే కలిసి పోటీ చేస్తాయని అంతా భావించారు. కానీ, ఈ మూడు పార్టీలు ఒక్కటి కావడంతో సీట్ల లెక్కల్లోనూ తేడా రానుంది. కూటమిలో చేరడంపై ఇన్నాళ్లు బెట్టు చూపించిన బీజేపీ.. కూటమిలో చేరేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఢిల్లీలో బీజేపీ అగ్రనేత అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతో చంద్రబాబు చర్చలు జరిపారు.

టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య పొత్తు పొడిచినట్టేనని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తాజాగా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ బీజేపీ సొంతగా 370 సీట్లు, మిత్రపక్షాలతో కలిపి 400 సీట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. దక్షిణాదిన జేడీఎస్, టీడీపీ, జనసేనతో పొత్తుతో వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు బీజేపీ వర్గాల ద్వారా తెలుస్తోంది.

గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన బీజేపీ ఒక్క శాతం ఓట్లు కూడా దక్కించుకోలేక పోవడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ ఎన్ని స్థానాలు అడుగుతుందో? ఇదీ టీడీపీ శ్రేణుల్లో ఉత్కంఠత రేకెత్తిస్తోంది. పొత్తుల లెక్కల్లో జనసేనకు 25 నుంచి 27అసెంబ్లీ స్థానాలు కేటాయించటం ఖాయంగా కనిపిస్తోంది. ఇక పొత్తు ఖాయమైతే బీజేపీకి కనీసం 10స్థానాలు ఇవ్వాల్సి ఉంటుందని.. అదే విధంగా జనసేనకు 2, బీజేపీ కనీసం 3 లోక్‌సభ స్థానాలు కేటాయించాల్సి ఉంటుందని టీడీపీ నేతలు అంచనా వేస్తున్నారు. అంటే 35 నుంచి 40 అసెంబ్లీ సెగ్మెంట్లు, 5 ఎంపీ సీట్లు మిత్రపక్షాలకు వెళ్తాయి.





# సింగపూర్ తెలుగు సమాజం సంక్రాంతి సంబరాలు

సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఫిబ్రవరి 3న స్థానిక సింగపూర్ పీజీపీ హాల్లో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కార్యక్రమాలుజరిగాయి. సంక్రాంతి శోభతో తీర్చిదిద్దిన ప్రాంగణంలో హరిదాసు కీర్తనలు, యువతులతో గొబ్బెమ్మ పాటలు, భోగి పండ్ల వేడుక అలరించాయి. మహిళలకు రంగవల్లులు, వంటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పిల్లలు, పెద్దలు ప్రదర్శించిన నాటికలు, విభిన్న కార్యక్రమాలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. సుమారు 35 మంది బాలబాలికలు రామాయణ ఘట్టాలను ప్రదర్శించారు.

సింగపూర్‌లోని తెలుగు మనబడి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆగ్నేయాసియాలో ప్రప్రథమంగా సింగపూర్ కాలమానంలో గుణించిన తెలుగు క్యాలెండర్‌ను వరుసగా ఏడోసారి ఆవిష్కరించారు. సంబరాలకు వచ్చిన అందరికీ దాన్ని ఉచితంగా అందజేశారు. ఆండ్రాయిడ్, ఐఓఎస్‌లోనూ %ుూ ుజుూఖ+ఖ జూూజుచీణజు=% పేరుతో అందుబాటులో ఉంచారు. అనంతరం తెలుగు సమాజం కార్యవర్గం, కొన్ని స్థానిక రెస్టరంట్‌ల సహకారంతో ఏర్పాటు చేసిన తెలుగు పిండివంటలు, 34 రకాల వంటకాలతో కూడిన భోజనం అందరికీ వడ్డించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ %ుూ% అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాసులురెడ్డి ధన్యవాదాలు తెలిపారు. గత ఏడాది కాలంగా తమ కార్యవర్గం నిర్వహించిన కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు. 50వ ఆవిర్భావ దినోత్సవంలోపు సింగపూర్ తెలుగు సమాజానికి భవనం నిర్మించే దిశగా తోడ్పాటు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సుమారు 700 తెలుగువారు పాల్గొన్నారని.. దాదాపు 5వేల మంది ఆన్‌లైన్‌లో వీక్షించినట్లు నిర్వాహకురాలు సుప్రియా కొత్త తెలిపారు. స్వచ్ఛంద సేవకులు, కార్యక్రమానికి స్పాన్సర్లుగా వ్యవహరించిన వారికి కార్యవర్గం తరఫున కార్యదర్శి అనిల్ పోలిశెట్టి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మస్కట్‌లో వైభవంగా సంక్రాంతి సంబరాలు



ఒమన్ దేశ రాజధాని మస్కట్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఒమన్‌లో స్థిరపడ్డ తెలుగు ప్రజలు, వీరి కోసం వచ్చిన తెలుగు ప్రముఖుల మధ్య రెండు రోజుల పాటు శోభాయమానంగా వేడుకలు నిర్వహించారు. 'రాయల్ కింగ్ హెూల్డింగ్'తోపాటు 'చిరు మెగా యూత్ ఫోర్స్' సంయుక్తంగా నిర్వహించిన ఈ వేడుకలు అందరినీ అలరించాయి. ఇటీవల సినీరంగంలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రముఖులు.. డా. మాగంటి మురళీ మోహన్ గారిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఒమన్ దేశ చిహ్నం అయిన కంజరి నడుముకు తొడిగి స్వర్ణ కంకణంతో గౌరవించడం ఈ వేడుకలో ప్రధానఘట్టంగా నిలిచింది. టాలీవుడ్ నిర్మాత, సినీ పంపిణీదారు వ్యాపారవేత్త బుర్ర ప్రశాంత్ గౌడ్‌తోపాటు సీపీవైఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు రామదాస్ చందక ఈ వేడుకలు నిర్వహించారు. డా. మురళీమోహన్‌తో పాటు టాలీవుడ్ నటీమణులు.. రజిత, మధుమని, పింకీ, సోనియా చౌదరి, టివి నటి సంజన సంక్రాంతి వేడుకలకు కొత్త కళను తెచ్చారు. వేడుకలకు కుమారి మాధవి రెడ్డి చేసిన యాంకరింగ్ ఆకట్టుకుంది. సింగర్లు హనుమాన్, స్వాతి సత్యభామ, మోనికా యాదవ్ లు తమ సంగీతంతో ప్రేక్షుకలును కట్టిపడేసారు. పాటలకు తగ్గ డ్యాన్సులతో సందడి నెలకొంది. వేడుకలో ఢీ ఫేమ్ గోవింద్ టీమ్ స్టెప్పులతో స్టేజిని దులిపారు.

జబర్దస్త్ సుధాకర్ తన కామెడీతో కడుపు ఉబ్బా నవ్వించారు. ఉత్తరాంధ్ర నుంచి వచ్చిన మరో కళాకారుడు ఎమ్ఎస్ఆర్ నాయుడు తన వెంట్రిలాక్కుజమ్ నైపుణ్యంతో పిల్లలను అలరించారు. ఈ సంక్రాంతి సంబరాలకు హైదరాబాద్ నుంచి ఇన్‌కంటాక్స్ మాజీ అధికారి శ్రీకర్ వేముల, వ్యాపారవేత్త రమేష్ గౌడ్‌లు హాజరయ్యారు. ఒమన్‌లో వివిధ రంగాల్లో వ్యాపారాభివృద్ధి గురించి పరిశీలన చేశారు. సంక్రాంతి వేడుకల సందర్భంగా సామాజిక బాధ్యతను మరిచిపోలేదు తెలుగు బిడ్డలు. ఇప్పటివరకు 20 సార్లకు పైగా రక్తదానం చేసిన 30 మంది యువతీయువకులను మురళీమోహన్ సత్కరించారు. అంబేద్కర్ సేవాసమితి మహిళామణుల అధినేత శ్రీలతాచౌదరి శాలువాతో సత్కరించారు. ఇందులో భాగంగా తెలుగు కమ్యూనిటీకి విశేష సేవలను అందిస్తున్న రాజేష్ మడకశిరను మెమొంటోతో సత్కరించారు. ఈ వేడుక జరిగేందుకు అన్ని రకాలుగా సహకరించిన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ సంస్థ, వైబ్రాంట్ సంస్థకు చెందిన పెద్దలు.. మల్లారెడ్డి, రవీంద్ర రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, సీఈఓ శ్రీనివాస్ రావులను సత్కరించారు. సంబరాల్లో సహాయ సహకారాలను అందించిన బాలాజీ, చంద్రశేఖర్, ప్రసాద్ రెడ్డి, నాగభూషణ్‌ను సన్మానించారు.



# సౌదీలో సాటా ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు

సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ వెస్టన్ రీజియన్ ఆధ్వర్యంలో "సరదాల సంక్రాంతి" పేరిట భోగి, సంక్రాంతి వేడుకలు టబుక్ ప్రాంతంలో వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకుని అనేక సంప్రదాయక కార్యక్రమాలు, ఎన్నో ఆటపాటలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు సభికులందరినీ ఎంతగానో అలరించాయి. పిల్లల నుంచి వృద్ధుల వరకూ అన్ని వయసుల వారికీ ఎంతగానో ఇష్టమైన సంక్రాంతి పండగలో ముఖ్యమైన భోగి మంట, గొబ్బెమ్మ పూజ, చిన్న వయసు గల పిల్లలకు భోగి పళ్లు పోశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో మగవారు పంచకట్టుతో నడక, సభ్యుల నృత్య కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులు అసోసియేషన్ ముఖ్య ఉద్దేశం గురించి అందరికీ వివరించారు. కార్యక్రమ నిర్వహణలో భాగంగా సాటా కమ్యూనిటీ సభ్యులకు అవార్డులు అందించారు. పలు ఈవెంట్లలో గెలిచిన వారికి బహుమతులు ఇచ్చారు. సాటా వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లేశన్ ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.




# ఆర్థిక ప్రణాళిక, పన్నులపై నాట్స్ సెమీనార్ తెలుగువారికి అవగాహన కల్పించిన నాట్స్

అమెరికాలో తెలుగువారి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా న్యూజెర్సీ ఎడిసన్‌లో ఆర్థికాంశాలపై అవగాహన కల్పించేందుకు ఆర్థిక సదస్సు నిర్వహించింది. న్యూజెర్సీలో ఆర్థిక ప్రముఖుడు ఏజీ ఫిన్‌టాక్స్ వ్యవస్థాపకులు అనిల్ గ్రంథి ఈ సదస్సులో తెలుగువారికి ఆర్థిక అవగాహన కల్పించారు. ముఖ్యంగా 2023 టాక్స్ రిటర్న్ ఫైలింగ్, 2024 ఆర్థిక ప్రణాళిక ఎలా ఉండాలనేది వివరించారు. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులకు వచ్చే పన్ను ప్రయోజనాలు, ఎలక్ట్రానిక్ వాహనాలకు టాక్స్ క్రెడిట్ రూల్స్ ఇలాంటి ఎన్నో అంశాలపై సమగ్ర అవగహన వచ్చేలా ఈ ఆర్థిక సదస్సు సాగింది. క్యాపిటల్ గైన్ ట్యాక్స్‌లను ఎలా తగ్గించుకోవాలి..? వ్యాపారస్తులు, ఉద్యోగులు పన్నులు, ఆర్థికాంశాల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలనేది అనిల్ గ్రంథి చక్కగా వివరించారు. దాదాపు 200 మందికిపైగా తెలుగువారు ఈ సదస్సుకు విచ్చేశారు. పేస్ బుక్ లైవ్ లో కూడా చాలా మంది వీక్షించి తమ సందేహాలను అనిల్ గ్రంథిని అడిగి నివృత్తి చేసుకున్నారు. అమెరికాలో ఆర్థిక అంశాలపై ఇంత ఉపయుక్తమైన సదస్సును నిర్వహించడం పట్ల ఈ సదస్సుకు విచ్చేసిన తెలుగు వారంతా హర్షం వ్యక్తం చేశారు. నాట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ శ్రీహరి మందాడి ఈ సదస్సు నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. నాట్స్ బోర్డ్ డైరెక్టర్స్, న్యూ జెర్సీ నాట్స్ విభాగ నాయకులు

శ్యామ్ నాళం, టి.పి. రావు, బిందు యలమంచిలి, మురళీ కృష్ణ మేడిచెర్ల, సురేష్ బొల్లు, బస్వ శేఖర్ శంషాబాద్, మోహన్ కుమార్ వెనిగళ్ల, దేసు గంగాధర్, రమేష్ నూతలపాటి,చంద్రశేఖర్ కొణిదెల, వంశీకృష్ణ వెనిగళ్ల, చక్రధర్ వోలేటి, డా. సూర్యం గంటి తదితరులు, వాలంటీర్లు ఈ సదస్సు విజయవంతానికి తమ వంతు సహకారం అందించారు. స్థానిక జై స్వరాజ్ టీవీ, యూ బ్లడ్ అధినేత జగదీష్ ఎలమంచిలి ఈ కార్యక్రమానికి తమ కార్యాలయం లో ఈ కార్యక్రమం జరిగింది.

మాజీ చైర్ వుమన్ అరుణ గంటి కూడా సరైన టాక్స్ సమయంలో ఈ కార్యక్రమం చేసినందుకు టీం సభ్యులందరికీ అభినందనలు తెలియచేసారు.

ఆర్థిక అంశాలపై ఇంత చక్కటి సదస్సును నిర్వహించటంలో సహకరించిన ప్రతి ఒక్కరికి నాట్స్ అధ్యక్షుడు బాపయ్య (బాపు)నూతి, నాట్స్ ఛైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

---

# షార్లెట్‌లో టిటిఎ బోర్డ్ మీటింగ్ విజయవంతం

తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఎ) బోర్డ్ మీటింగ్ ఫిబ్రవరి 3వ తేదీ శనివారం, 2024న షార్లెట్‌లో జరిగింది. ఈ సందర్భంగా టిటిఎ వ్యవస్థాపకులు డాక్టర్ పైళ్ల మల్లా రెడ్డి అందించారు. భారతదేశంలో టిటిఎ సేవా దినాలు విజయవంతం కావడం గురించి సహచర అడ్వయిజరీ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ, బోర్డ్ సభ్యులతో తన వ్యాఖ్యలను పంచుకున్నారు సీటెల్ 2024 మెగా కన్వెన్షన్‌ను విజయవంతం చేసేందుకు, నిధుల సమీకరణకు కృషి చేయాలని టీటీఏ బోర్డు సభ్యులందరికీ ఆయన పిలుపు ఇచ్చారు. అడ్వైజరీ చైర్ డాక్టర్ విజయపాల్ రెడ్డి గారు టిటిఎ 2024 సీటెల్ మెగా కన్వెన్షన్ విజయవంతానికి సంబంధించి తన వ్యాఖ్యలు మరియు కార్యాచరణ ప్రణాళికలను తెలియజేసారు మరియు నిధుల సేకరణ కార్యక్రమాలపై అన్ని టిటిఎ రాష్ట్ర చాప్టర్‌లు పనిచేయాలని కోరారు. అడ్వైజరీ కో-ఛైర్ మోహన్ పాటల్లోల గారు మరియు సభ్యుడు భరత్ రెడ్డి మాదాడి గారు కన్వెన్షన్ మరియు ఇండియా సేవాదినోత్సవాలు 2023పై తమ వ్యాఖ్యలను పంచుకున్నారు. ప్రెసిడెంట్ వంశీ రెడ్డి గారు సమావేశానికి హాజరైనందుకు బోర్డు మరియు ఇసి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు మరియు సియాటెల్‌లో జరగబోయే మెగా కన్వెన్షన్‌పై అప్‌డేట్‌లను అందించారు, నిధుల సేకరణ మరియు సాంస్కృతిక కార్యక్ర మాలపై తన విజన్‌ను పంచుకున్నారు. సియాటెల్




కన్వెన్షన్‌ను భారీగా విజయవంతం చేయాలని బోర్డు సభ్యులందరినీ అభ్యర్థించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన నవీన్ మల్లిపెద్ది గారు మరియు ఇసి, సభ్యులు మెగా కన్వెన్షన్ 2024 నిధుల సేకరణ కోసం తమ ప్రణాళికలను పంచుకున్నారు. సెక్రటరీ కవితారెడ్డి గారు 2023 కార్యక్రమాలపై నివేదికలను ఇచ్చి బతుకమ్మను విజయవంతం చేసిన మహిళా నాయకులను అభినందించారు. తరువాత, సభ్యులు టిటిఎ షార్లెట్ కల్చరల్ అండ్ కన్వెన్షన్ కిక్ ఆఫ్ మరియు నిధుల సేకరణ కార్యక్రమానికి హాజరయ్యారు, ఇక్కడ షార్లెట్ స్థానిక సంఘం సమావేశం కోసం 400,000 డాలర్ల నిధులను సేకరించింది. ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన షార్లెట్ బృందానికి అధినాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



# తెలంగాణ కెనడా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

తెలంగాణ కెనడా అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి టొరంటో బ్రాంటెన్‌లోని చింగ్కూజీ సెకండరీ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్ని కమిటీ కార్యదర్శి శంతన్ నేరళ్లపల్లి ప్రారంభించారు. మేఘన గుర్రాల, శైలజ ఎర్ర, స్ఫూర్తి కొప్పు, కుమారి ప్రహళిక మ్యాకల, శ్రీరంజని కందూరి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేయగా, శ్రీరామదాసు ఆర్గుల గణేష వందనంతో సంక్రాంతి సంబరాల్ని మొదలుపెట్టారు. తెలంగాణ కెనడా అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో బోర్డు ఆఫ్ ట్రస్టీ, వ్యవస్థాపక సభ్యుల సహకారంతో ఈ సంబరాల్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఫ్యాన్సీ డ్రెస్ షో అండ్ టెల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల నృత్యం, భరతనాట్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఇదే సమ యంలో వంద మందికి పైగా చిన్నారులకు భోగీ పళ్లు పోసి ఆశీర్వచనాలను అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కెనడా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మన్నెం మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను జరు పుకోవడం ద్వారా తెలంగాణ పండుగలు, సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేసి ముందుకు తీసుకు వెళ్లడానికి దోహదం చేస్తాయన్నారు. ఈ వేడుకల్లో 800కు పైగా ప్రవాస తెలంగాణ వాసులు పాల్గొన్నారు.

# న్యూయార్క్ టైమ్ స్క్వేర్ పై మెగాస్టార్




ఈ ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్రం మెగాస్టార్ కు దేశంలోని అత్యున్నత పౌర పురస్కారం అందించిన సంగతి తెలిసిందే. దీంతో ఆయనకు అభిమానులు, సినీ, రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతు న్నారు. ఇప్పటికే పలువురు చిరంజీవిని స్వయంగా కలిసి అభినందనలు తెలుపుతున్నారు. మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా అమెరికాలో అభిమానులు ప్రత్యేకమైన రీతిలో పండు గ చేసుకున్నారు. టైమ్ స్క్వేర్ పై చిరంజీవి సినీ ప్రయాణాన్ని ప్రదర్శించి, మెగాస్టార్ పై కుందవరపు శ్రీనివాస్ అనే వ్యక్తి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అమెరికాలోని వివిధ తెలుగు సంఘాల సభ్యులు పాల్గొని, కేక్ కట్ చేశారు.



# సింగపూర్‌లో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవాలు

అయోధ్యలో శ్రీరామ ప్రతిష్ఠ ఉత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ ఆధ్వర్యంలో వైభవంగా అయోధ్య శ్రీరామ పవిత్ర అక్షింతల వితరణ మహోత్సవం జరిగింది. తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ వారు భారత దేశం నుండి ప్రత్యేకంగా తెప్పించిన అయోధ్య శ్రీ రాముల వారి ప్రాణ ప్రతిష్ఠ అక్షింతలు సింగపూర్ లో నివసిసిస్తున్న భక్తులకు అందజేసే శుభకార్యాన్ని అదే రోజు జనవరి 22 న ఇక్కడి చాంగి విలేజ్ లో ఉన్న శ్రీ రాముని గుడిలో కన్నుల పండుగలా నిర్వహించారు. ఇటువంటి పవిత్రమైన కార్యక్రమాన్ని ఇక్కడి దేవాలయాల్లో నిర్వహించే అవకాశం దక్కడం సొసైటీకి దక్కిన పుణ్యం అని అక?్కడి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులందరూ భక్తిశ్రద్ధలతో రామ నామ స్మరణ చేస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం, అందరూ ప్రసాదంతో పాటు అక్షింతలు కూడా స్వీకరించి శ్రీ రాముని ఆశీసులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా జై శ్రీ రామ్ అనే నామస్మరణతో మారుమ్రోగింది. ఈ వేడుకల్లో చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరు ఆ రాముని సేవలో భక్తితో పరవశించి పోయారు. ఈ మహోత్సవంలో సుమారు 1000 మంది వరకు భక్తులు పాల్గొని అయోధ్య శ్రీరామ పవిత్ర అక్షింతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న కొందరు భక్తులు మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాన్ని సింగపూర్లో నిర్వహించిన తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపుతు అభినందించారు. దీంతో పాటు సొసైటీ స్థాపన నుండి ఎలాంటి ఆడంబరాలకు పోకుండా, లాభాపేక్ష లేకుండా విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న సొసైటీని స్థానికులు కొనియాడారు. తెలుగు వారితో పాటు ఇతర భక్తులు పెద్ద ఎత్తున రాముని సేవలో పాల్గొని విజయవంతంగా జరిగేందుకు తోడ్పడిన, సహాయ సహకారాలు అందించిన దాతలకు, ప్రతి ఒక్కరికి పేరు పేరున టీసీఎస్ఎస్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ప్రతిఒక్కరికి సొసైటీ అధ్యక్షులు గడప రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బసిక ప్రశాంత్ రెడ్డి, కోశాధికారి జూలూరి సంతోష్ కుమార్, సొసైటీ ఉపాధ్యక్షులు దుర్గ ప్రసాద్, భాస్కర్ గుప్త నల్ల, గోనె నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు మిర్యాల సునీత రెడ్డి, సంస్థాగత కార్యదర్శి, కాసర్ల శ్రీనివాస రావు, ప్రాంతీయ కార్యదర్శులు బొందుగుల రాము, నంగునూరి వెంకటరమణ, నడికట్ల భాస్కర్, రవి కృష్ణ విజాపూర్, కార్యవర్గ సభ్యులు రోజా రమణి, రాధికా రెడ్డి నల్లా, శివ ప్రసాద్ ఆవుల, పెరుకు శివ రామ్ ప్రసాద్, రవి చైతన్య మైసా, భాస్కర్ రావు, సంతోష్ వర్మ మాదారపు, శశిధర్ రెడ్డి, విజయ మోహన్ వెంగళ, ప్రవీణ్ మామిడాల, సతీష్ పెసరు, మణికంఠ రెడ్డి మొదలగు వారు భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. భారత్ నుండి ఈ పవిత్ర అక్షింతలను సింగపూర్‌కు చేర్చడంలో ముఖ్య పాత్ర పోషించిన గోనె నరేందర్ రెడ్డికి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా శ్రీరామ ఆలయ అధికారులు మాట్లాడుతూ.. ఈ ఆలయంలో ఇటువంటి పుణ్య కార్యక్రమం నిర్వహించడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని తెలుపుతూ వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# న్యూయార్క్ లో జాతిపిత నూతన విగ్రహావిష్కరణ



జాతిపిత మహాత్మా గాంధీ నూతన విగ్రహాన్ని అమెరికాలోని న్యూయార్క్‌నగరంలో ఆవిష్కరించారు. శ్రీ తులసీ మందిర్ వెలుపల నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని సిటీ మేయర్ ఎరిక్ ఆడమ్స్, న్యూయార్క్ చట్టసభ సభ్యురాలు జెన్నీఫర్ రాజ్‌కుమార్ ఆవిష్కరించారు. కాగా, సౌత్ రిచ్‌మండ్స్ హిల్స్‌లో ఉన్న గాంధీ విగ్రహాన్ని 2022 ఆగస్టులో దుండగులు ధ్వంసం చేశారు. దీంతో ఆ స్థానంలో కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయాల ని అధికారులు భావించారు. ఇందులో భాగంగానే గాంధీ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేసి తాజాగా ఆవిష్కరిం చినట్లు మేయర్ ఎరిక్ తెలిపారు. తమ నగరంలో ద్వేషానికి తావు లేదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.




# శ్రీ సాంస్కృతిక కళాసారథి 'సింగపూర్ సంక్రాంతి శోభ'

శ్రీ సాంస్కృతిక కళాసారథి సింగపూర్ ఆధ్వర్యంలో "సింగపూర్ సంక్రాంతి శోభ" కార్యక్రమం ఆద్యంతం అంతర్జాల వేదికపై అలరించింది. సింగపూర్ వాస్తవ్యులైన పెద్దలు పిల్లలు కలిసి సంక్రాంతి పండుగని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ సంబరాల్లో ఆనందంగా పాల్గొన్నారు. తెలుగు సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హర్యానా రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు శ్రీ బండారు దత్తాత్రేయ పాల్గొని సంస్థ యొక్క కార్యక్రమాలను కృషిని అభినందించారు. వారు మాట్లాడుతూ "సంక్రాంతి ప్రకృతి పండుగ అని, స్నేహ సంబంధాలు పెంచి ఆత్మీయతను పంచే పండుగ అని, విదేశాలలో ఈ తరం పిల్లలను కూడా ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలలో కలుపుకుంటూ మన సంప్రదాయక విలువలను వారికి తెలియజేసే విధంగా వివిధ పండుగల వేడుకలను నిర్వహించడం చాలా ఆనందదాయకంగా ఉంది అని తెలియజేశారు. సింగపూర్ లో సంస్కృతీ సంప్రదాయాలు పరిరక్షణ చేసే దిశగా ఈ సంస్థ మరిన్ని కార్యక్రమాలను చెయ్యాలని ఆకాంక్షించారు.



# రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా హాంగ్ కాంగ్‌లోని హ్యాపీ వ్యాలీ టెంపుల్‌లో వేడుక

అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని హాంగ్‌కాంగ్‌లో హ్యాపీ వ్యాలీ హిందూ టెంపుల్, విశ్వహిందూ పరిషత్ సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాయి. హాంగ్‌కాంగ్‌లోని ఇండియన్ కాన్సుల్ కె. వెంకట రమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, రామనామ సంకీర్తనలతో దేవాలయం మారుమోగిపోయింది. కార్యక్రమానికి హాజరైన వారందరూ రామభక్తి పారవశ్యంలో ఓలలాడారు.

క్రియేటివ్ ఆర్ట్ డైరెక్టర్ సుందర్ రాజన్ నేతృత్వంలో స్థానికంగా లభించే వస్తువులతో తయారు చేసిన అయోధ్య రామమందిరం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు, హనుమాన్ పాత్రల్లో కొందరు భక్తులు నిర్వహించిన రామ్ దర్బార్ కార్యక్రమం కూడా ఆహుతులను విశేషంగా అలరించింది. అనంతరం, స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 450 మంది భారత సంతతి వారు పాల్గొని రామనామస్మరణలో తరించారు.






# రామనామ జపంతో మార్మోగిన న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్

ప్రపంచం మొత్తం అయోధ్య వైపు చూసింది. శతాబ్దాల కల నెరవేరుతున్న వేళ దేశం మొత్తం పండుగ వాతావరణం కనిపించింది. అయోధ్యకు జాతీయ- అంతర్జాతీయ ప్రముఖులు తరలి వచ్చారు. అన్ని రంగాల దిగ్గజాలు అయోధ్యలో చరిత్రాత్మక ఘట్టంలో భాగస్వాములయ్యారు. దేశంలోనే కాదు విదేశాల్లోనూ అయోధ్య ఆలయ ప్రారంభోత్సవ వేళ పండుగలా చేశారు. న్యూయార్క్ ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్ పై శ్రీరాముడి చిత్రాలను ప్రదర్శించారు. రాముడి భజనలతో హోరెత్తించారు.

ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నేపథ్యంలో అమెరికా న్యూయార్క్ ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్ పై శ్రీరాముడి చిత్రాలను ప్రదర్శించారు. అదేవిధంగా ఆ ప్రాంగణం అంతా రామ నామ జపంతో మార్మోగింది. అక్కడ ప్రవాస భారతీయులు మన సంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. రామ భజనలు, కీర్తనలతో శ్రీరాముడి జెండాలను చేతబూని నగర వీధుల్లో జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు.

# అంతర్జాల వేదికగా 'కళాభారతి డాక్టర్ జమున'కు నీరాజనం




వంశీ ఇంటర్నేషనల్ & శ్రీ సాంస్కృతిక కళాసారథి సింగపూర్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రజానటి కళాభారతి డాక్టర్ జమున రమణారావు నటించిన సినిమాలలో ఆమె నటనా వైదుష్యంపై విశ్లేషణా ప్రసంగా లతో "మీరజాలగలడా నా యానతి" కార్యక్రమం అంతర్జాల వేదికపై ఘనంగా నిర్వహించబడింది.

భారత్, సింగపూర్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, మలేషియా, హాంకాంగ్, ఖతార్ , యుగాండా, కెనడా, అమెరికా దేశాల నుండి 35 మంది ప్రఖ్యాత రచయితలు రచయితలు ఈ కార్యక్రమంలో పాల్గొని జమున నటించిన చిత్రరాజాల నుండి 35 ఆణిముత్యాలు అయిన సినిమాలను ఎంపిక చేసుకొని, వాటిలో ఆమె కనబరిచిన నటనా ప్రావీణ్యం, వివిధ రకాల పాత్రలలో ఆమె ఇమిడిపోయిన తీరు గురించి విశ్లేషిస్తూ అద్భుతమైన ప్రసంగాలను చేశారు. ముఖ్యఅతిథిగా చెన్నై నుండి ప్రముఖ సినీ రచయిత భువనచంద్ర పాల్గొని జమున నటనా ప్రభావ విశేషాలను గూర్చి, నిజ జీవితంలో ఆమె కనబరిచిన ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని గూర్చి ప్రసంగించారు.

జమున కుమారులు, అమెరికా వాస్తవ్యులైన డా. వంశీ కృష్ణ ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొని తన మాతృమూర్తి చిత్రపటం ముందు జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 7 గంటల పాటు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆసాంతం వీక్షించి, అందరి ప్రసంగాలను విని ఇంతటి బృహత్ కార్యక్రమా న్ని చేపట్టినందుకు వంశీ –సింగపూర్ సంస్థలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. విదేశాల వారితో పాటు హైదరాబాద్ నుండి ప్రముఖ రచయితలు పాల్గొనడం విశేషం.రచయిత్రి రాధిక మంగిపుడి సభా నిర్వహించగా,కార్యక్రమ ముఖ్య నిర్వాహకులు, వంశీ వ్యవస్థాప కులు డాక్టర్ వంశీ రామరాజు, శ్రీ సాంస్కృతిక కళాసారథి వ్యవస్థాపకులు కవుటూరు రత్నకుమార్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## అతిపెద్ద హిందూ దేవాలయం ప్రారంభించనున్న ప్రధాని



యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) రాజధాని అబుదాబిలో అతిపెద్ద హిందూ దేవాలయం ప్రారంభానికి సిద్ధమైంది. సుమారు 27 ఎకరాల్లో ఏడు గాలి గోపురాలతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన బీఏపీఎస్ ఆలయాన్ని ఈ నెల 14న భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. అరబ్ దేశాల్లోనే ఈ దేవాల యమంత పెద్దది మరోటి లేదు. అంతేకాదు మిడిల్ ఈస్ట్‌లోనే ఇది అతిపెద్ద దేవాలయంగా గుర్తింపు తెచ్చుకు న్నది. దేవాలయ అధిపతి బ్రహ్మవిహారీదాస్ స్వామి ఆధ్వర్యంలో ప్రాణ ప్రతిష్ఠ జరుపుకుంటున్న ఈ అతిపెద్ద హిందూ దేవాలయం 18 నుంచి భక్తులకు అందుబాటులోకి రానున్నది. ఫిబ్రవరి 15న స్వామి మహారాజ్ సమక్షంలో ప్రజా సమర్పణ సభ జరుగనున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే భక్తులు ముందుగా ఫెస్టివల్ ఆఫ్ హార్మోనీ వెబ్‌సైట్‌కి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.



## న్యూజెర్సీలో మాటా కిక్-ఆఫ్, ఫండ్ రైజింగ్ కార్యక్రమం

మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (మాటా) తొలి కన్వెన్షన్‌ను ఘనంగా నిర్వహించుకునేందుకు కిక్-ఆఫ్, ఫండ్ రైజింగ్ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. న్యూజెర్సీలోని అల్బర్ట్స్ ప్యాలెస్‌లో జరిగిన ఈ కార్యక్రమం లో సుమారు వెయ్యి మందికి పైగా పాల్గొన్నారు. తొలి కన్వెన్షన్ నిర్వహణకు 5 లక్షల డాలర్లకు పైగా విరాళాలు అందించిన వారికి మాటా వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ గనగోని కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో అమెరికాలోని మిగతా రాష్ట్రాల్లోనూ కిక్ ఆఫ్ ఈవెంట్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలో గాయకులు సమీరా భరద్వాజ్, వేణు శ్రీరంగం పాటలతో సభికులను అలరించారు. దీప్తి నాగ్ యాంకరింగ్‌తో పాటు పాటలు పాడి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్వైజరీ కమిటీ సభ్యుడు ప్రదీప్ సామల, ఈసీ మెంబర్ స్వాతి అట్లూరి, కార్యదర్శి ప్రవీణ్ గూడూరు, కో-ఆర్డినేటర్లు కిరణ్ దుద్దగి, వెంకట్ సుంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

తెలుగు అసోసియేషన్ ఆఫ్ జపాన్ (తాజ్) ఆధ్వర్యంలో టోక్యోలో ఘనంగా సంక్రాంతివేడుకలునిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలు, యువకులకు గాలిపటాల పోటీలు విశేషంగా ఆకట్టు కున్నాయి. టోక్యో ఆడిటోరియంలో చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, తెలుగు పాటలకు జపాన్ యువత డ్యాన్స్ ఆహుతులను మంత్రముగ్ధులను చేసింది. స్వదేశానికి దూరంగా ఉ న్నప్పటికీ తెలుగు సంస్కృతి సంప్రదాయా లకు దగ్గరగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రతి ఏటా సంక్రాంతి, ఉగాది, దీపావళి, దసరా వేడుకలు టోక్యోలో ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలుగు అసోసియేషన్ ఆఫ్ జపాన్ ప్రతినిధులు తెలిపారు. టోక్యోలోని తెలుగువారంతా కలిసి ఈ సంబరాలు జరుపుకున్నారు.



# రాజాసాబ్ మరో హిట్ అవుతుందా?

తెలుగు సినిమాల్లో ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సినిమా అంటే క్రేజీ ఉంది. భారీ బడ్జెట్‌తో ఆయన సినిమాలు నిర్మితమవుతుంటాయి. అలాగే భారీగానే రిలీజ్ అవుతుంటాయి. ఇప్పుడు ప్రభాస్ హీరోగా చేస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో "రాజా సాబ్" ఒకటి. ఈ చిత్రానికి దర్శకుడు మారుతి. మరి చాలా కాలం తర్వాత ప్రభాస్ నుంచి వస్తున్నా ఓ సాలిడ్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రం పోస్టర్ ఫస్ట్ లుక్ చూస్తేనే అర్థం అయ్యింది. మరి ఈ చిత్రం షూటింగ్ కూడా ప్రభాస్ చురుగ్గాకే కంప్లీట్ చేస్తున్నట్లు వార్త. దానికితోడు ఈ చిత్రం విషయంలో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అయితే క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్రం షూటింగ్ ఈ ఏడాదిలోనే పూర్తవుతుంది అని ఎలాంటి ఆలస్యం ఉండదని కన్ఫర్మ్ చేశారు. సో రాజా సాబ్ అయితే ఖచ్చితంగా ఈ ఏడాదిలోనే కంప్లీట్ అయ్యి రిలీజ్ కూడా ఈ సంవత్సరంలోనే ఉంటుందనేది తెలిసిపోతుంది. ఈ చిత్రం ద్వారా మాళవిక మోహనన్ టాలీవుడ్ కు పరిచయం అవుతోంది. మరికొందరు హీరోయిన్స్ కూడా ఈ చిత్రంలో కనిపించనున్నారు. అలాగే థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం హారర్ కామెడీగా తెరకెక్కుతూ వింటేజ్ ప్రభాస్ ని ప్రెజెంట్ చేయబోతుంది. ఈ చిత్రంపై మారుతి మాట్లాడుతూ .. "చాలా చిన్న చిన్న సినిమాలతో నా కెరియర్ మొదలైంది. అలాంటి నేను ప్రభాస్ సినిమా .. అందునా పాన్ ఇండియా సినిమా చేసే స్థాయికి రావడం నిజంగా నాకు ఆనందాన్ని కలిగించే విషయం. నాకు వచ్చిన ఈ అవకాశాన్ని .. నాపై ప్రభాస్ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికే ట్రై చేస్తున్నాను" అని చెప్పారు. ఈ సినిమాగురించి నేను మాటల్లో చెప్పాలనుకోవడం లేదు .. చేతల్లో చూపించాలనుకుంటున్నాను. ఒకటి మాత్రం చెబుతాను. ఈ సినిమా విజువల్స్ గురించి .. యాక్షన్ సీన్స్ గురించి చాలా కాలం మాట్లాడుకుంటారు" అని అన్నారు. వందల కోట్ల బడ్జెట్ లో వరుస సినిమాలు చేస్తూ వెళుతున్న ప్రభాస్, ఆ స్థాయికి కాస్త తక్కువగా ఉన్న ఈ ప్రాజెక్టును సెట్ చేసుకుని చాలామందిని ఆశ్చర్యపరిచాడు. మరి అంతగా ఈ కంటెంట్లో ఏముందనేది చూడాలంటే సినిమా రిలీజ్ అయ్యేంతవరకు వెయిట్ చేయాల్సిందే.

# 'విశ్వంభర'లో చిరు సరసన త్రిష



మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో, డైరెక్టర్ వశిష్ఠ దర్శకత్వం లో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ మూవీగా విశ్వంభర తెరకెక్కుతోంది. యూవీ క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు విన్నర్ ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిష ను అనుకున్న సంగతి అందరికీ తెలిసిందే. విశ్వంభర మూవీ సెట్స్ లోకి హీరోయిన్ త్రిష అడుగు పెట్టినప్పుడు మెగాస్టార్ చిరంజీవి మరియు చిత్ర యూనిట్ హీరోయిన్ ను ఆహ్వానించారు.

గతంలో వీరి కాంబినేషన్ లో స్టాలిన్ మూవీ అందరినీ అలరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి వీరి కాంబినేషన్ లో సినిమా వస్తుండటం తో ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి నెలలో సంక్రాంతి పండుగ సందర్భంగా రిలీజ్ కానున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాలోని సెకండ్ హాఫ్ లో వచ్చే ఫ్లాష్ బ్యాక్ పై ఓ క్రేజీ అప్ డేట్ వినిపిస్తోంది. ఈ ఫ్లాష్ బ్యాక్ లో మెగాస్టార్ చిరంజీవి పూర్తిగా డెబ్బై ఏళ్ల ఓల్డ్ గెటప్ లో కనిపిస్తాడని.. పైగా చిరంజీవి రఫ్ అండ్ రగ్గడ్ లుక్ లో కనిపిస్తాడని టాక్ నడుస్తోంది. మరి, ఈ ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే సీన్స్ లో చిరంజీవి లుక్ ఎలా ఉంటుందో తెలియదు గానీ, ఈ న్యూస్ అయితే చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది.




గ్లోబల్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ దర్శకుడు శంకర్ తో చేస్తున్న "గేమ్ చేంజర్" పై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే సినిమా ఎప్పటికీ పూర్తి కాకపోతుండడం అప్డేట్స్ కూడా పెద్దగా లేకపోవడంతో ఫ్యాన్స్ కాస్త డిజప్పాయింట్‌గా ఉన్నారు. కానీ సినిమాని మాత్రం శంకర్ సూపర్బ్‌గా షేప్ అవుట్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. ఇప్పుడు ఫ్యాన్స్ చేస్తున్న వెయిటింగ్ కి వర్త్ గా సినిమాలో విజువల్స్ ఉంటాయని టాక్. ప్రతి అంశం కూడా శంకర్ మార్క్ లో స్టైలిష్ టేకింగ్ మరియు అబ్బురపరిచే సెట్టింగ్స్ అండ్ విజువల్స్ ఎప్పటిలానే ఒక సెపరేట్ వరల్డ్ ని చూపించేలా ఉంటుందని అంటున్నారు. మెయిన్ గా సినిమాలో సాంగ్స్ వాటి తాలూకా సెట్టింగ్స్ అయితే ఆడియెన్స్ కి సాలిడ్ ట్రీట్ ని ఇస్తాయట. దీనితో ఈ సినిమాతో కూడా శంకర్ మరోసారి తన మ్యాజిక్ ని చూపించనున్నారని చెప్పాలి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న పొలిటికల్ యాక్షన్ ఎంటర్టైనర్ నుండి ఫస్ట్ లుక్ మినహా ఎలాంటి అప్డేట్స్ కూడా టీమ్ నుండి లేవు. అయితే ఈ సినిమా అక్టోబర్ నెలలో దసరా పండుగ సందర్భంగా గ్రాండ్ రిలీజ్ కి నిర్మాత దిల్ రాజు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

# రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్‌కు పెరిగిన ప్రాధాన్యం



హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగానికి ప్రాధాన్యం పెరగనున్నదని, అలాగే వచ్చే 2-3 ఏళ్లలో 1.30 లక్షల గృహాలు అందుబాటులోకి వస్తాయని కాన్ఫడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) ప్రతినిధులు తెలిపారు. గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, కోకాపేట్, పుప్పాలగూడ, నార్సింగి, తెల్లాపూర్, కొంపల్లి, శామీర్‌పేట్ వంటి ప్రాంతాలలో గణనీయమైన వృద్ధిని సాధిస్తున్నాయని, భవిష్యత్తుల్లో హైదరాబాద్ వెలుపల కూడా ఈరంగానికి మంచి భవిష్యత్తు కనిపిస్తోందని వారు తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్ నగరంలో ఐటీ కేంద్రాలు, ఔట్‌సోర్సింగ్ సెంటర్లు, ఆర్ అండ్ డీ యూనిట్లు, బహుళ జాతి సంస్థలు ప్రాంతీయ ప్రధాన కార్యాలయాలను స్థాపించడానికి నగరంలో ఆఫీసు స్పేస్‌కు డిమాండ్ మరింత పెరిగిందని, 2022లో 10 కోట్ల చ.అ. లావాదేవీలను అధిగమించగా.. 2023లో 11.9 కోట్ల చ.అ.లకు దాటిందని వివరించారు. మార్చి 8-10 తేదీలలో మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో జరగనున్నట్లు వారు ప్రకటించారు.

క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వీ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా హైదరాబాద్ గుర్తింపు పొందిందని, స్థిరాస్తి ధరలు పెరుగుతున్నప్పటికీ నగరం గృహ కొనుగోలుదారులను ఆకర్షిస్తూనే ఉందని తెలిపారు. క్రితం సంవత్సరంతో పోల్చితే 2023లో ప్రాపర్టీ లావాదేవీలలో 25 శాతం వృద్ధి నమోదయిందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో నగరంలో వృద్ధి జోరు కొనసాగుతుందని, ఈ ప్రభుత్వం రూ.40 వేల కోట్లకు పైగా తాజా పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించిందని చెప్పారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే క్రమంలో మెట్రో రైలు విస్తరణ, మూసీ కారిడార్ అభివృద్ధి, టౌన్‌షిప్‌ల నిర్మాణం వంటి చోదకశక్తి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిందని వివరించారు. ప్రెసిడెంట్ ఎలెక్ట్ ఎన్ జైదీప్ రెడ్డి మాట్లాడుతూ.. దాదాపు 3.5-3.8 కోట్ల చ.అ.లలో హై క్వాలిటీ బిజినెస్ పార్కులు రానున్నాయని, దీంతో వచ్చే రెండేళ్లలో స్థిరాస్తి రంగంలో గణనీయమైన వృద్ధి సాధిస్తుందని అభిప్రాయ పడ్డారు.

మరోవైపు హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ఇంటి అద్దెలు సామాన్యులకు భారంగా మారుతున్నాయి. రోజు రోజుకు రెంట్లు పెంచేస్తుండడంతో అద్దెకట్టేవారికి ఆర్థికభారం పెరుగుతోంది. ప్రస్తుతం చాలా కంపెనీలు వర్క్ ఫ్రం హోం తొలగించి ఉద్యోగస్థులను ఆఫీసులకు రమ్మంటున్నాయి. దాంతో అద్దె ఇళ్లకు గిరాకీ పెరుగుతోంది. అదే అదనుగా ఇంటి యజమానులు రెంట్ పెంచుతున్నారు. కొవిడ్ పూర్వం అద్దెలకు ప్రస్తుతం ఉన్న అద్దెలకు భారీ వ్యత్యాసం ఉంది. 2019తో పోలిస్తే ఇంటి రెంట్లు ఎంత పెరిగాయనేదానిపై ప్రముఖ రియల్టీ సంస్థ హౌసింగ్.కామ్ కీలక నివేదిక విడుదల చేసింది. నివేదికలోని వివరాల ప్రకారం.. 2019 నుంచి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ఇంటి అద్దెలు దాదాపు 25-30 శాతం మేర పెరిగాయి. అలాగే రెసిడెన్షియల్ ప్రాపర్టీల రెంట్లు 15-20 శాతం మేర అధిమయ్యాయి. అద్దెలు పెరిగిన క్రమంలో రెంటల్ ఆదాయంలో గణనీయమైన పెరుగుదల కనిపించినట్లు నివేదిక పేర్కొంది.

ప్రపంచ వ్యాప్తంగా న్యూయార్క్, లండన్, దుబాయ్, సింగపూర్ వంటి గ్లోబల్ రియల్ ఎస్టేట్ మార్కెట్లతో పోలిస్తే దేశంలో చాలానే గ్యాప్ ఉన్నట్లు తెలిపింది. దేశంలోని టాప్ నగరాల్లో ప్రాపర్టీల ధరలు 2019 ధరలతో పోలిస్తే ప్రస్తుతం 15 నుంచి 20 శాతం మేర పెరిగినట్లు హౌసింగ్.కామ్ నివేదిక వెల్లడించింది. ప్రాపర్టీలు, అద్దె ఇళ్ల కోసం ఆన్‌లైన్‌లో సర్చ్ చేస్తున్న వారి సంఖ్య సైతం భారీగానే పెరిగినట్లు తెలిపింది. కొనుగోలు ఇండెక్స్‌తో పోలిస్తే ఐఆర్ఐఎస్ ఇండెక్స్ 23 పాయింట్లు అధికంగా ఉందని పేర్కొంది. దాదాపు దశాబ్ద కాలం పాటు స్తబ్దుగా కొనసాగిన హౌసింగ్ మార్కెట్ ధరల పెరుగుదల గత రెండేళ్లలో మాత్రం గణనీయంగా పెరిగింది. నగరాలను బట్టి ఈ ధరల పెరుగుదల ఆధారపడి ఉంటుంది. అయితే ప్రధాన నగరాల్లోని ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రాపర్టీల ధరలు భారీగా పెరిగాయంటున్నారు.

మరోవైపు లగ్జరీ ఇళ్లకుకూడా దేశంలో డిమాండ్ పెరుగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీకి సమీపంలో ఓ రియల్ ఎస్టేట్ డెవలపర్ చేపట్టిన రూ.7,200 కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లోని మొత్తం 1,113 లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు మూడు రోజుల్లోనే అమ్ముడైపోయాయి. అది కూడా నిర్మాణం ప్రారంభం కాకముందే అంటే దేశంలో లగ్జరీ ఇళ్ళకు ఉన్న డిమాండ్ ఇది తెలుపుతోంది. దేశంలో అతిపెద్ద రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన డీఎల్ఎఫ్ లిమిటెడ్ గురుగ్రామ్‌లోని 1,113 విలాసవంతమైన నివాసాలను కేవలం మూడు రోజుల్లో విక్రయించింది. ఇందులో పావు వంతు ఇళ్లను ప్రవాస భారతీయులు కొనడం విశేషం. డీఎల్ఎఫ్ ప్రివానా సౌత్ ప్రాజెక్ట్‌లోని ఏడు టవర్‌లలో అన్ని నాలుగు-పడక గదుల ఫ్లాట్‌లు, పెంట్‌హౌస్ యూనిట్లు అమ్ముడయ్యాయని డీఎల్ఎఫ్ తమ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. గూగుల్, అమెరికన్ ఎక్స్‌ప్రెస్‌తో సహా అనేక మల్టీనేషనల్ కంపెనీలకు నిలయమైన శాటిలైట్ సిటీలో 116 ఎకరాల్లో ఈ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ విస్తరించి ఉంది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో పెరుగుతున్న ఆదాయ స్థాయిలతో విలాసవంతమైన కార్ల నుంచి ఖరీదైన నివాసాల వరకు గణనీయంగా అమ్ముడవుతున్నాయి. ప్రీమియం అపార్ట్ మెంట్‌లకు భారీగా పెరుగుతున్న డిమాండ్ ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి కీలక నగరాల్లో ఇలాంటి మరిన్ని ప్రాజెక్టులను ప్రారంభించేందుకు బిల్డర్లకు ఈ వార్త ఉత్సాహాన్ని ఇస్తోంది.

## నిఖిల కన్‌స్ట్రక్షన్స్ ఛైర్మన్ శ్రీనివాసరావుకు.. ఏషియా బిజినెస్ అవార్డు







హైదరాబాద్‌కు చెందిన నిఖిల కన్స్‌ట్రక్షన్స్‌కు ఏషియా బిజినెస్ అవార్డు దక్కింది. సింగపూర్ లో జరిగిన పురస్కార ప్రదానోత్సవంలో సంస్థ ఛైర్మన్ శ్రీనివాసరావు వెలువోలు ఈ పురస్కారాన్ని సాధించారు. అవార్డు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి ఉత్తమ బిల్డర్‌గా అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. మోకిల రాయల్ పెవీలియన్ ప్రాజెక్టు పేరుతో అంతర్జాతీయ స్థాయిలో నిర్మిస్తున్నామన్నారు. మొదటిసారి పోడియం స్లాట్స్‌తో అత్యంత నాణ్యతతో నిర్మిస్తున్నామన్నారు. వేగంగా, కస్టమర్లకు ఇచ్చిన సమయానికి అనుగుణంగా నిర్మాణం జరుగుతుందని ఇది మోకిలకే తలమానికంగా ఉండ బోతోందని అన్నారు.

ASBL LOFT

# UNPARALLELED EXCELLENCE *with* EXTRAORDINARY AMENITIES



BANQUET HALL

Luxurious living gets better with convenience




CRÈCHE

Facilities ensuring a wholesome childhood



CLUBHOUSE

Happiness spread across 55,000 sq. ft.



YOGA STUDIO

Plus various other fitness studios

STARTING AT

₹ 1.76 Cr

080 471 09111

https://asbl.in/loft TS RERA: P02400006761




"WORK FROM HOME"
PERFECTED
ASBL
LOFT
Co-working Spaces
Meeting Rooms
Networking Zone
#Future Ready
Co-working Spaces
STARTING AT
₹1.76 Cr
◄ Scan for Website
080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761